మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం । 8 । జులై । 2023 । పేజీలు : 8




## బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**నాగార్జునసాగర్, జులై 7(మనం న్యూస్):** నాగార్జునసాగర్ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను బిఎ, బీకాం, బీఎస్సీ విభాగాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ రవీంద్ర చారి తెలిపారు ఖాళీగా ఉన్న సీట్ల కోసం విద్యార్థులు దోస్త్ వెబ్సైట్లో నమోదు చేసుకొని కళాశాలలో దరఖాస్తులు సమర్పించి నేరుగా అడ్మిషన్ పొందవచ్చని జులై 14 చివరి తేదీ లోగా దరఖాస్తులను సమర్పించాలని ఇది కేవలం బాలురకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నామని చక్కటి హాస్టల్ వసతి తో పాటు భోజన సదుపాయాలు కల్పిస్తున్నామని ప్రిన్సిపాల్ రవీంద్ర చారి తెలిపారు. అవకాశాన్ని విద్యార్థి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని తెలిపారు.

# మళ్లీ.. సొంతగూటికేనా..?



- అధికార పార్టీ నుండి ఫిరాయింపుకు పలువురు ప్రయత్నాలు
- అసంతృప్తి నాయకులే లక్ష్యంగా ఇటీవల పార్టీని వీడిన నేతల సంప్రదింపులు
- అదే బాటలో కొంత మంది కౌన్సిలర్లకు గాలం
- లోగుట్టుగా అంతట గుసగుసలు
- బుజ్జగించే ప్రయత్నంలో గులాబినేతలు నిమగ్నం

**సూర్యాపేట జులై 07 మనం ప్రతినిధి:** అధికార బిఆర్ఎస్ పార్టీ నుండి ఫ్లేట్ పిరాయించి...... హస్తం పార్టీలోకి దూకేందుకు కొంతమంది గులాబి నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది..... ఇటీవల కొందరు అధికార పార్టీ నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్‌లోకి చేరిన విషయం విధితమే..... దీనికి తోడు అధికార పార్టీ నాయకుల్లో చాలామంది అసంతృప్తితో ఉండి తమతో టచ్‌లో ఉన్నారంటు పలు సందర్భాలలో బహిరంగ పరచడం తెలిసిందే....... ఉద్యమ పార్టీలో తమకు కనీస గౌరవం దక్కటంలేదని, పలువురు నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు...... వీరందరిని తమ పార్టీలోకి చేర్చుకునేందుకు ఇటీవల పార్టీని వీడిన కొందరు నాయకులు పాత పరిచయాలను నెమరు వేసుకుంటు సంప్రదింపులు జరుపుతున్నారు...... మరికొంతమంది హస్తం పార్టీ బరిలో ఉండే అగ్రనేతలతో సైతం చరవాణిలో మాట్లాడిస్తున్న సందర్భాలు లేకపోలేదు....... అయితే ఇందులో 13 మంది మున్సిపల్ కౌన్సిలర్‌లు ఇప్పటికే తమతో టచ్‌లో ఉన్నారంటు హస్తం పార్టీ నేతలు తమ సన్నిహితుల వద్ద ప్రస్తావిస్తున్నారు....... బిఆర్ఎస్ పార్టీలో ఆది నుండి ఉద్యమ నాయకులుగా పని చేసి బహిష్కరణకు గురైన........ ఆ నేతను సైతం ఒప్పించేందుకు విశ్వప్రయాత్నాలు చేస్తున్నారు..... ఏలాగైనా పలువురు కౌన్సిలర్లతో ఇప్పటికే అతనికి సన్నిహిత సంబంధాలు ఉండటంతో ఆ బహిష్కృత నాయకున్ని తమ పార్టీలో చేర్చుకుంటే ఉద్యమం నాటి పరిచయాలతో అధికార పార్టీ అసంతృప్తి నాయకులకు గాలం వేసేందుకు రంగం సిద్ధం చేసుకునేందుకు సులభ మార్గం అవుతుందని అంచన వేస్తున్నారు..... దీని కోసం ఆ బహిష్కృత నాయకునితో సంప్రదింపులు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమచారం......



ఇప్పటికే పలువురు అధికార పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలను ఒప్పించేపనిలో ఆయన నిమగ్నమైనట్లు బోగాట్టా...... అయితే వీరిలో గతంలో కాంగ్రెస్‌పార్టీ నుండి అధికార బిఆర్ఎస్‌పార్టీలో చేరిన కౌన్సిలర్లు ఉండటం గమనార్హం...... వీరికి హస్తం పార్టీ నుండి వీడిన నాటి నుండి అధికార పార్టీ నేతలు తమను ఏమాత్రం పట్టించుకోవడంలేదనే ఆవేదనకు గురవుతు తమలోతామే మదన పడుతున్నట్లు, ఆ విషయాన్ని తమ సన్నిహితులతో కౌన్సిలర్లు వాపోతున్నట్లు తెలుస్తుంది........ ఇటీవల పార్టీని వీడిన వారు గత పక్షం రోజులుగా జిల్లా కేంద్రంలోని పలు వార్డులకు చెందిన అధికార పార్టీ నాయకులు తమతో కలిసి వస్తారని ప్రచారం చేసుకుంటున్నారు..... మరికొంతమంది బిఆర్ఎస్ నాయకులు హస్తం పార్టీలో టికెట్ ఏ నాయకుని దక్కుతుందో వేచి చూద్దామనే దోరణిలో ఉన్నట్లు తెలుస్తుంది....... అధికార పార్టీకి చెందిన ముఖ్య నేతలు తమను పట్టించుకోవడంలేదని ఆవేదనతో కొనసాగుతున్న నేతలు పార్టీకి రాజీనామ చేసి మరో పార్టీలో చేరేందుకు ఉత్సాహాన్ని కనబరుస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం...... అదేవిధంగా కౌన్సిల్‌లో సైతం..

2లో

## ఓటర్ సవరణ దరఖాస్తులను విచారించి పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**భువనగిరి, జూలై 7 (మనం న్యూస్):** ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి తహసిలా్దరులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫారమ్ 6, 6ఏ 7, 8 సంబంధించి ఓటరు నమోదు, తొలగింపులు, సవరణలు, బదిలీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణకు 15జూలై 2023 చివరి తేదీ అని, వచ్చిన దరఖాస్తులను 27 జూలై 2023 తేదీ లోగా పరిష్కరించాలని, తేదీ. 21ఆగస్టు2023 న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ (డ్రాఫ్ట్ పబ్లికేషన్) వెలువడుతుందని, తుది ఓటరు జాబితా 04అక్టోబర్..

2లో...

## మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా అరికట్టాలి

### – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**భువనగిరి, జూలై 7 (మనం న్యూస్):** జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి తెలిపారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస రెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి అన్నపూర్ణ, సైకియాట్రిస్ట్ డాక్టర్ బ్రాహ్మణిలతో జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు ఆబ్కారీ, వ్యవసాయ, పోలీస్, రెవిన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమరవాణా, వినియోగంపై క్షేత్ర స్థాయి నిఘా చేపట్టాలని, అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో కేసులు నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని గుర్తించి మానసిక వైద్యులతో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. సంక్షేమ హాస్టళ్ళ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి హాస్టళ్ళపై నిఘా ఉంచాలని ఆదేశించారు. డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ కళాశాలల్లో సైకియాటిస్ట్, కళా బృందాలతో మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై అవగాహనా కార్యక్రమాలు, స్కిల్ డవలప్మెంట్ ప్రోగ్రాములు సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతినెలా నిర్వహించాలని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పట్ల నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు.

# రెండో విడత గొర్రెల పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే బొల్లం

కోదాడ,జులై 07 (మనం న్యూస్):కులవృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన కోరారు.పశు సంపద అభివృద్ధి తోపాటు గొర్రెల పెంపకదారుల జీవితాలలో ప్రభుత్వం వెలుగులు నింపుతుంది అని ఆయన అన్నారు.స్వయం ఉపాధి కల్పన ప్రభుత్వం లక్ష్యం అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో మార్గదర్శకంలో గొల్ల కురుమల ఆర్థికాభివృద్ధికి గొర్రెల పంపిణీ పథకం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్ కుమార్,ఎంపీపీలు చింతా కవిత రాధారెడ్డి,యాతాకుల జ్యోతి మధుబాబు,సొసైటీ చైర్మన్ ఆవుల రామారావు,వెటర్నరీ జిల్లా ఆఫీసర్ శ్రీనివాస రావు,డాక్టర్లు నాగేంద్రబాబు,అఖిల,రవికుమార్, సురేంద్ర,ఆయా గ్రామాల



సర్పంచులు,ఎంపీటీసీలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యాదవ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



గుండాల, జులై 7(మనం న్యూస్): మండలంలోని తురకల షాపురం గ్రామానికి చెందిన రావులకోలు అనిత 25,500, కునగళ్ళ సైదమ్మ 22, 500 జక్కుల కవిత 20,000 రూపాయ లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను శుక్రవారం రోజున లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకరించిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వాడపల్లి వెంకన్న సర్పంచ్ జక్కుల బిక్షమయ్య ఉమ్మడి దశరథ వంగూరు మల్లయ్య కునగళ్ళ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ ఎంపీటీసీ భర్తను పరామర్శించిన మహేందర్ రెడ్డి



గుండాల,జులై 7(మనం న్యూస్) : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వరంగల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సుద్దాల ఎంపిటిసి పాయలి కవిత భర్త బి ఆర్ ఎస్ నాయకుడు పాయలి శ్రీనివాసులు శుక్రవారం రోజున ఉమ్మడి నల్గొండ డిసిసిబి చైర్మన్ రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఆయన వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్ వైస్ ఎంపిపి మహేందర్రెడ్డి మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి రైతుబంధు సమితి మండల కన్వీనర్ గడ్డమీద పందరి సింగల్ విండో డైరెక్టర్ బండారు శ్రీనివాస్ పురుగుల మల్లేష్ శోభన్ తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్నం భోజనం అమలు చేయాలి

నాంపల్లి, జులై 7 (మన న్యూస్ ) : శుక్రవారం నాడు నాంపల్లి మండల కేంద్రములో ప్రభుత్వ జూనియర్ కళాశాలను పిడిఎస్యు ఆధ్వర్యంలో సందర్శించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలేజ్ విద్యార్థులతో కలిసి కాలేజ్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నూనె సురేష్ మాట్లాడుతూ కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన, మధ్య తరగతి వర్గాలకు సంబంధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని 2015లో తెలంగాణ అసెంబ్లీ లో ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇవ్వడం జరిగిందని , ఇంతవరకు మధ్యాహ్నం భోజనం అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని వారు అన్నారు. తక్షణమే ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన



పథకం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అటెండర్, వాచ్మెన్,స్వీపర్ లు లేకపోవటంతో విద్యార్థుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.లేకపోతే విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు గందం మల్లేష్,పోలే రమేష్,భూతం రాకేష్,భవ్య శ్రీ,పల్లవి,శిరీష,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బివిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

–ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ,జులై 07(మనం న్యూస్):విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బి వి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య,వ్యవసాయ, సామాజిక రంగాలకు తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణలో భాగంగా మన ఊరు మనబడి పథకంతో వేల కోట్ల రూపాయల నిధులను పాఠశాలల అభివృద్ధికి కేటాయించిందన్నారు.ఈ పథకం తో పాఠశాలల రూపురేఖలు మారాయి అన్నారు.నేడు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యానందిస్తుంద న్నారు.పాఠశాలల బలోపేతానికి సమాజ భాగస్వామ్యంలో భాగంగా దాతలతో ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసిందన్నారు.బివిఆర్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఉన్నత స్థానాల్లో ఉన్నవారు తమ ఊరు కోసం బడి కోసం ఎంతో కొంత చేయాలని సూచించారు.అన్ని దానాలో కన్నా విద్యాదానం ఎంతో గొప్పది అన్నారు.డిఎస్పి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు ఎదగాలన్నారు.అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు బుర్ర పుల్లారెడ్డి మాట్లాడుతూ బివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.విద్యా వైద్యం పేదలకు అందించాలని లక్ష్యంతోనే ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు చింత కవిత రాధారెడ్డి,చుండూరు వెంకటేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి,బుర్ర వెంకటరెడ్డి,ఫౌండేషన్ కోశాధికారి బుర్ర ప్రమోద్ రెడ్డి,పిఎసిఎస్ గుండ్రియాల మాజీ చైర్మన్ బుర్ర నర్సిరెడ్డి,మాజీ సర్పంచ్ లు పి సత్యబాబు,గ్రంథాలయ చైర్మన్ రహీం,బుర్ర రాఘవరెడ్డి,బుర్ర గోవిందరెడ్డి,బుర్ర బస్వి రెడ్డి,రిటైర్డ్ హెచ్ఎం ముత్తినేని రామారావు,ప్రభుత్వ ఉపాధ్యాయులు షేక్ రెహమాన్,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మళ్లీ...... సొంత గూటికేనా.....?

(మొదటి పేజీ తరువాయి)

..తమకు గౌరవం దక్కడంలేదని అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులే అసహనం వ్యక్తం చేస్తుండటం కొసమెరుపు...... గత మున్సిపల్ ఎన్నికల్లో అప్పొసప్పొ చేసి తమ ఆస్తులను అమ్ముకుని విజయం సాధించినప్పటికి కౌన్సిలర్లుగా గెలిచిన నాటినుండి ఈ నాటి వరకు ఏలాంటి సహాయ సహకారం పార్టీ నుండి తమకు లభించలేదని ఆవేదన వ్యక్తంపరుస్తు తమ సన్నిహితుల వద్ద ప్రస్తవిస్తున్నట్లు తెలుస్తుంది........ పార్టీ పిరాయించేందుకు ఇదే కారణమని చెప్పకనే చెబుతున్నట్లు వెల్లడవుతుంది...... ఇదిలా ఉండగా అధికార బిఆర్ఎస్ పార్టీ నుండి వలసలను అడ్డుకునేందుకు ఓ ముఖ్య నాయకుడు ఇటీవల ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం వినిపిస్తుంది........ అసమ్మతి వాదులను బుజ్జగించేందుకు మధ్యవర్తిత్వం వహిస్తున్న ఆ నాయకుడు మండలానికి చెందిన ముఖ్య సీనియర్ నేత కావడంతో పట్టణ రాజకీయాలతో ఏం పనంటు పలువురు కౌన్సిలర్ల ప్రజా ప్రతినిధులు వాపోతున్నారు....... ఇప్పటికైనా అధికార అగ్రనేత అసంతృప్తితో ఉన్న నాయకులు, కౌన్సిలర్లను గుర్తించి ప్రత్యమ్నయ చర్యలను చే పట్టాలని పరిశీలకు అభిప్రాయ పడుతున్నారు.

## పార్టీ పిరాయింపులకు ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు



నాగార్జునసాగర్, జులై 7 (మనం న్యూస్) : నాగార్జున సాగర్ లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించిన తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూదేశంలో ప్రజా స్వామ్యానికి గడ్డు పరిస్థితి ఏర్పడింది ఈ మధ్యకాలంలో జరిగిన కొన్ని సంఘటనలు చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యము ఎటు పోతుంది అని అనిపిస్తుంది. కేవలం అధికార వాంఛతో ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను పార్టీ పిరాయింపులకు ప్రోత్సహించి , అధికారాన్ని బిజెపి దక్కించుకుంది .ఈ పద్ధతి మంచిది కాదు.ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు .దేశములో జిడిపి రేట్ పడిపోయింది. దేశం అప్పుల ఊబిలో కూరుకుపోయింది 60 సంవత్సరాల్లో అప్పటి ప్రభుత్వాలు అభివృద్ధి కోసం 57 వేల కోట్ల అప్పులు తీసుకువస్తే ,గడిచిన తొమ్మిది ఏండ్లల్లో బిజెపి ప్రభుత్వం 100 లక్షల కోట్ల అప్పులు తెచ్చింది. ప్రజలపై ఆ భారం నెట్టింది. మోదీ పాలనలో ప్రజలు అభివృద్ధి చెందలేదు. దీనితో నిత్యావసరసరుకుల ధరలు ఆకాశాన్ని అంటుకుంటున్నాయి మోదీ ప్రజలను భ్రమలో పెట్టి,ప్రతిపక్ష లను చీల్చి ఏక సూత్ర విధానంతో రాష్ట్ర ప్రభుత్వాలను కులుస్తున్నారు. సిబిఐ, ఈడీ ,ప్రధాని కనుసన్నల్లో నడుస్తున్నాయి. వాళ్ళ మాటలు వినకపోతే దాడులు చేపిస్తున్నారు.

**తెలంగాణ రాష్ట్రంపైన కేంద్ర కక్ష్యపూరితంగా వ్యవహరిస్తోంది.** రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడం లేదు. రాష్ట్ర విభజన హామీలను తుంగలో కేంద్ర ప్రభుత్వం తొక్కింది .అన్యాయంగా సీలేరు పవర్ ప్రాజెక్టు ,ఏడు మండలాలను ఆంధ్రలో కలిపారు. రాష్ట్రానికి ఇస్తాను అన్న రైల్వే కోచ్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వలేదు.బీజేపీతో ,బి ఆర్ యస్ ఎక్కటేనని కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుంది. బీఆర్ యస్ పార్టీ ఏనాడు బీజేపీతో కలిసి పోటీ చేయలేదు. గతములో కాంగ్రెస్ పార్టీతో కలిసి పోటీ చేసింది. ఈ మధ్య కాలంలో వరుసగా జరుగుతున్న రైల్ ప్రమాదాలు మోదీ పాలనకు నిదర్శనం. కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలన వలనే రైల్ ప్రమాదాలు జరుగుతున్నాయి .మొన్న జరిగిన రైల్ ప్రమాదంలో సుమారు 300 మందిని కేంద్రం పొట్టనపెట్టుకుంది ఇంతకాలం చర్చకు రాని పౌర స్మృతి ఇప్పుడు ఎందుకు వస్తుంది. ఎన్నికలు దగ్గరకు వచ్చిన ప్రతి సారి బిజెపి మత విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ది పొందాలని చూస్తుంది. బిజెపి పార్టీ మతతత్వ పార్టీ, బి ఆర్ యస్ పార్టీ లౌకికవాద పార్టీ కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది. అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి గా ఉన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు.

# అలంకార ప్రాయంగా మారిన నీటితొట్లు

.....నిర్లక్ష్యపు నీడలో అధికారులు

...పశువులకు తప్పని తిప్పలు



**చింతపల్లి జూలై 7(మనం న్యూస్):** పశువుల దాహార్తి తీర్చడం కోసం రూ. లక్షలతో నిర్మించిన నీటితొట్లు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం అలంకార ప్రాయంగా మారాయి.గ్రామపంచాయతీ అధికారులకు నీటిని సరఫరా చేయుటకు తగిన బాధ్యత అప్పగించారు.చింతపల్లి మండలంలో సుమారు 34 గ్రామపంచాయతీలున్నాయి. రూ. 25 లక్షలతో నీటితొట్లను నిర్మించారు.గ్రామాల్లో ఉండే పశువుల కోసం నీటితొట్లు ఏర్పాటు చేశారు.నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కేవలం నీటి సరఫరా చేయడం లేదు. తద్వారా పశులకు తిప్పలు తప్పడం లేదు. చాకిలిశేరుపల్లి, హోమంతాలపల్లి, ఎర్రమట్టి, బోటిమిదితండా, నర్సల్లపల్లి తదితర గ్రామాల్లో నీటి తొట్లు కేవలంఅలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి.సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి నీటితొట్లను పరిశీలించి పూర్తి స్థాయిలో నీటి సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం:

### ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ జులై 07 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా అడవిదేవుల పల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సాగులో ఉన్న గిరిజన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పోడు పట్టాలను 125 మంది లబ్ధి దారులకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వాకింగ్ ట్రాక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గిరిజనులతో పాటు అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం పోడు పట్టాలని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఆర్డీవో చెన్నయ్య, ఎంపీపీ బాలాజీ నాయక్, ఎంపీపీ కూరాకుల మంగమ్మ, జెడ్పీటీసీ కుర్రా సేవ్య నాయక్, మరెడ్డి తదితరులున్నారు

## బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**నాగార్జునసాగర్, జూలై 7(మనం న్యూస్):** నాగార్జునసాగర్ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల డిగ్రీ కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి గాను బిఎ, బీకాం, బీఎస్సీ విభాగాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ రవీంద్ర చారి తెలిపారు ఖాళీగా ఉన్న సీట్ల కోసం విద్యార్థులు దోస్త్ వెబ్సైట్లో నమోదు చేసుకొని కళాశాలలో దరఖాస్తులు సమర్పించి నేరుగా అడ్మిషన్ పొందవచ్చని జూలై 14 చివరి తేదీ లోగా దరఖాస్తులను సమర్పించాలని ఇది కేవలం బాలురకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నామని చక్కటి హాస్టల్ వసతి తో పాటు భోజన సదుపాయాలు కల్పిస్తున్నామని ప్రిన్సిపాల్ రవీంద్ర చారి తెలిపారు. అవకాశాన్ని విద్యార్థి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని తెలిపారు.

## వరంగల్ లో జరుగబోయే భారత ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలి



**వలిగొండ, జూలై 7 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు నాగెల్లి నేనుసుధాకర్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం శక్తి కేంద్ర ఇన్చార్జీలు ముఖ్య నాయకుల సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇన్చార్జ్ చందా మహేందర్ గుప్తా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ రేపు పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణకు విచ్చేస్తున్న సంధర్భంగా బీజేపీ రాష్ట్ర పార్టీ చలో వరంగల్ పేరుతో హన్మకొండలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింద అని అన్నారు. ఈ సభకు మోడీ విచ్చేసి తెలంగాణా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారని అన్నారు. ఈ సభను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగ స్వామి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య గౌడ్, కనతాల అశోక్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాచకొండ కృష్ణ, బోళ్ళ సుదర్శన్, భచ్చు శ్రీనివాస్, మారోజు అనిల్ కుమార్, వెలిమినేటి వెంకటేష్, పాక పుల్లయ్య, అంతటి పాండు, బొడిగే ఆనంద్, బీజేవైఎం మండల అధ్యక్షులు రెగూరి అమరేందర్ , ఏర్రబోలు జంగయ్య, పోలు నాగయ్య గౌడ్, పిట్టల రాజు, మందుల నాగరాజు, వీరచారీ, జనార్దన్ రెడ్డి, మెడబోయిన వీరేశం పాల్గొన్నాను.

## నగదు బదిలీ చేయాలి



**మాడ్గులపల్లి, జూలై 7(మనం న్యూస్) :** మాడుగుల పల్లి మండలం కేంద్రంలో శుక్రవారం నాడు గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సమావేశంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు ఊరి బండి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం గొర్రెల పంపిణీ ఆలస్యం అవుతున్నందున నగదు బదిలీ చేయాలని గొర్రెల పెంపకం దారులు సహకార సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు డిమాండ్ చేశారు నల్గొండ జిల్లా గొర్రెల పెంపకం ధరల సంఘం సభ్యులకు మాకు కృష్ణపటిపరహాక గ్రామాల నుంచి గొర్రెల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు మాకు కృష్ణ గుంటూరు ప్రకాశం జిల్లాల నుంచి గొర్రెల పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము అనంతపురం కడప నుంచి వచ్చిన గొర్రెల యూనిట్లు మంచిగా లేవు కాబట్టి అక్కడ గొర్లు ఇక్కడి వాతావరణానికి అనుకూలంగా లేదు కాబట్టి నాకు కృష్ణ గుంటూరు ప్రకాశం జిల్లా గ్రామాల నుంచి గొర్రెల పంపిణీ చేయాలని మేము కోరుచున్నాము నగదు బదిలీ అవకాశం లేనట్లయితే కృష్ణ పరివాహక గ్రామాల నుంచి మాకు గొర్రెలని ప్రభుత్వము మంజూరు చేయాలని కోరుచున్నాము ఈ గొర్రెల పంపిణీ పథకం పశువుల డాక్టర్ల ద్వారా పంపిణీ చేయాలని కోరుచున్నాము వెంటనే రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాడుగుల పెల్లి గొర్రెల పెంపకం దార్ల సహకార సంఘం అధ్యక్షుడు ఊరి బండి సైదులు యాదవ్ సూదన బోయిన శంకర్ ఊరి బండి గంగరాజు యాదవ్ సుధీర్ యాదవ్ వెంకన్న యాదవ్ ఆవుల వెంకన్న వంశి యాదవ్ నాగరాజు యాదవ్ లోడింగ్ యాదయ్యతదితరులు పాల్గొన్నారు

# ఓటర్ సవరణ దరఖాస్తులను విచారించి పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

2023 తేదీన వెలువడుతుందని తెలిపారు. నూతనంగా ఓటరుగా నమోదు అయ్యే వారికి 18 సంవత్సరాలు పూర్తి కావడానికి 01 అక్టోబర్2023 కటాఫ్ తేదీ అని తెలిపారు. గత జనవరి ఒకటవ తేదీ నుండి ఇప్పటి వరకు 6949 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 3684 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, మిగిలిన 3265 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు విచారించి పరిష్కరించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒకరూ ఓటు హక్కు కలిగేలా క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి భూపాల్ రెడ్డి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.వి.ఉపేందర్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ. నాగిరెడ్డి, ఎస్.సి. కార్పోరేషన్ ఇ.డి. శ్యాంసుందర్, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, డిప్యూటీ తహశీల్దార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు

## బిఐఎస్పై అవగాహన

**నిడమనూరు, జూలై 7(మనం న్యూస్):** వస్తువుల వివిధ పరికరముల మరియు ఆహార పదార్ధముల నాణ్యతను గుర్తించే అఖిల భారత సంస్థ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స(బిఐఎస్) తెలంగాణ ప్రతినిధులు జి ప్రభాకర్ రిసోర్స్ పర్సన్ సుహాసిని గ్రాడ్యుయేట్ ఇంజనీర్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బిఐఎస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఇండియన్ స్టాండరడ్స్ పై పరీక్ష నిర్వహించారు. మొదటి బహుమతిగా 1000 రూపాయలు, రెండో బహుమతిగా 750 రూపాయలు, మూడో బహుమతిగా 500 రూపాయలు, కన్సోలేషన్ ప్రైస్ గా 250 రూపాయలు ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ చేతుల మీదుగా సర్టిఫికెట్లు నగదు బహుమతిని పంచినారు .ఇందులో బి ఐ ఎస్ మెంటర్ ఉపాధ్యాయని జ్యోతి మరియు పాఠశాల సిబ్బంది శ్రీలక్ష్మి, ఓ.నాయక్, హుస్సేన్ పాల్గొన్నారు.

## యాచకులకు,అనాధలకు అన్నదాన కార్యక్రమం



**కోదాడ, జూలై 7(మనం న్యూస్):**

కోమరబండ వాసవీ వనితా క్లబ్ వారి ఆధ్వర్యంలో కీ.శే.దివ్వెల పాపారావు 6వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు దివ్వెల శ్రీనివాసరావు, వీరు(వీరన్న), వెంకన్న,కుమార్తె,అల్లుడు బండారు సుకన్య వెంకన్న,మనుమలు, మనుమరాండ్రులు ఆర్ధిక సహకారంతో బస్టాండ్ వద్ద గల యాచకులు మరియు పాదచారులకు అన్నదానం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోమరబండ వాసవీ వనితా క్లబ్ అధ్యక్షురాలు బుస్సా శ్వేత,అనిల్ కుమార్,సెక్రటరీ పయిడిమర్రి శారద,కోశాధికారి పయిడిమర్రి శ్రీదేవి,మాజీ మండల ఉపాధ్యక్షుడు ఓరుగంటి పాండు,నాగరోహిత్,అర్ సి రీజియన్ 2 పయిడిమర్రి సతీష్,అర్ సి వంగవీటి లోకేశ్వర్రావు,కోమరబండ వాసవీ క్లబ్ అధ్యక్షులు పయిడిమర్రి రామారావు పాల్గొన్నారు.

## పెండింగులో ఉన్న ధాన్యం బిల్లులు వెంటనే చెల్లించాలి : సిపిఎం

**వలిగొండ, జూలై 27 (మనం న్యూస్):**

వలిగొండ మండల పరిధిలోని సింగిల్ విండో,ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన బిల్లులు విడుదల చేయక పోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం బిల్లులు చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి,సింగిల్ విండో కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యం సేకరించి నెలలు గడుస్తున్నా వారికి బిల్లులు రాకపోవడంతో ప్రస్తుత వ్యవసాయ సీజన్లో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విత్తనాల, ఎరువుల కొనుగోలుకు ప్రయివేట్ వ్యక్తుల నుండి లేదా సంస్థల నుండి అప్పులు తెచ్చుకొని ఆర్థికంగా నష్టపోతున్నారని గతంలో పంట సాగు చేసుకోవడానికి చేసిన అప్పులు తీర్చే పరిస్థితులు లేవని రైతులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయకుండా వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు.

# మోడి సభను జయప్రదం చేయండి

**తిరుమలగిరి, జూలై07(మనం న్యూస్):** ఈనెల 8న వరంగల్‌లో జరిగే నరేంద్రమోడి బహిరంగ సభను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ బాగ్యరెడ్డి కోరారు. శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 5500కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు అందులో ముఖ్యంగా రైల్వే ప్రాజెక్టుకు పనులకు ప్రధానమంత్రి మోడి తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని ఆయన తెలిపారు. బహిరంగ సభకు సూర్యాపేట జిల్లా నుండి సుమారు 20వేల మందిని ప్రజలు పార్టీ కార్యకర్తలు తరలివెళ్లనున్నారని చెప్పారు. రాష్ట్రంలో రానున్న రోజులో జరిగే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పారుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన సంక్షేమ పథకాలు అన్ని కూడా ప్రధాన మంత్రి వివరిస్తారని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జి కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకర్గ నుండి సభకు 5000మందిని తరలివెళ్లనున్నారని చెప్పారు. ఈసమావేశంలో బీజేపీ నాయకులు యశ్వంతు, కాప రవికుమార్, వై దీనదయాల్, మేడబోయిన యాదగిరి, వేల్పుల బంగారుస్వామి, మూల వెంకటరెడ్డి, కొండ సోమయ్య, సోమిరెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పిఎస్ 29వ ఆవిర్భవ దినోత్సం



**తిరుమలగిరి జూలై 07 మనం న్యూస్:** ఎమ్మార్పిఎస్ 29వ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఎమ్మార్పిఎస్ జెండాను ఎగురవేశారు. రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఆర్పించారు. అనంతరం మందకృష్ణ మాదిగ 59వ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సోషలిస్టు పార్టీ కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న, కొత్తగట్టు మల్లయ్య, వీరేష్, సోమన్న, సైదులు, వీరన్న, ప్రభాకర్, ప్రశాంత్, వెంకన్న, శ్రీను, సోమేష్, సోమన్న, రామచంద్రు, అనుదీప్, వెంకట్, నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి: ఏఐటీయూసీ జిల్లా సహాయక కార్యదర్శి

**.......రూ.19000 జీతం చెల్లించాలని డిమాండ్**



**చింతపల్లి జూలై 7(మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయక కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. జేఏసీ పిలుపు మేరకు చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి గురువారం సమ్మె నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ....కార్మికులకు కనీస జీతం రూ. 19000 చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ. 15600, ఎలక్ట్రీషియన్, ఆపరేటర్, డ్రైవర్, కారోబార్, బిల్‌కలెక్టర్లకు రూ.19500 నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో జిల్లా సహాయక కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అర్గనైజర్ కార్యదర్శి ఎస్.కే.శంశుద్దీన్, కార్మికులు తుప్పరి యాదయ్య, శ్రీశైలం, అంజమ్మ, బిక్కమ్మ, నర్సమ్మ, లింగమ్మ, మల్లయ్య, పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన పంచాయితీ సిబ్బంది సమ్మె

**తిరుమలగిరి జూలై 07 మనం న్యూస్:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, అదేవిధంగా గ్రామ పంచాయితీ కారోభార్, బిల్‌కలెక్టర్‌లుగా పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తు నిర్వహిస్తున్న ధర్నా శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యలయం ముందు ధర్నాను కొనసాగిస్తున్నారు. వీరికి పలువురు ప్రజా సంఘ నాయకులు మద్దతు తెలిపారు. ధర్నాలో బక్కయ్య, నాగయ్య, శోభ,రాజు, సైదులు, మహేష్, నాగన్న, యాకయ్య, రమేష్, గౌరయ్య, తదితరులు పాల్గోన్నారు.



## రాహుల్ గాంధీ స్టే నిరాకరణపై నిరసన



**తిరుమలగిరి జూలై 07 మనం న్యూస్:** పరువు నష్టం కేసులో ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి విధించిన శిక్షపై స్టే ఇవ్వడానికి గుజరాత్ హైకోర్టు నిరాకరించినందుకు నిరసనగా ప్రధాని మోడి దిష్టిబొమ్మను మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ..... బాజాపా ప్రభుత్వం న్యాయ వ్యవస్థలను తమ గుప్పెట్లో పెట్టుకుని నియంతృత్వ పాలన కొనసాగిస్తుందని, ఇది ఎంతమాత్రం దేశ భవిష్యత్తుకు మంచిదికాదన్నారు. దేశం కోసం ప్రాణాలను ఆర్పించిన కుటుంబానికి చెందిన వ్యక్తిపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం అప్రజాస్వామికమని విమర్శించారు. యావత్ భారతలోకంమంత రాహుల్‌కు అండగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందూకూరి అంబేద్కర్, పట్టణ అధ్యక్షుడు వీరేష్, హాఫీజ్, ఎంపిటిసి జమ్మిలాల్, కౌన్సిలర్‌లు గుగులోతు భాస్కర్, ప్రేమ్ ప్రసాద్, సుధాకర్, అబ్బాస్, నర్సింహా, వంశీ, రాకేష్, కళ్యాణ్, ఉపేందర్, విజయ్, యశ్వంత్ తదితరులు పాల్గోన్నారు.

## రోగులకు అల్పహార పంపిణి చేసిన గండూరి కృపాకర్

**సూర్యాపేట టౌన్ జూలై 07 మనం న్యూస్:** రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాతృమూర్తి గుంటకండ్ల సావిత్రమ్మ స్ఫూర్తితో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సంవత్సరంపాటు అల్పహార పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం జనరల్ ఆసుపత్రిలో గండూరి రామసామి, జానకమ్మ, సత్యనారాయణ జోనాల జ్ఞాపకార్థం బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సోమ నందిని పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన అల్పహార ˊఎ ం ి ఎ ణ ి కా ర్య క్ర వ ా ని కి వ ఖ్య అ తి థి గా పాల్గోని మాట్లాడుతూ..... చుట్టు పక్కల మారుమూల గ్రామల నుండి వైద్యం కోసం వస్తున్న రోగులకు వారి వెంట ఉన్నవారికి అల్పహారం అందించడం హర్షనీయమని అన్నారు. చిన్నారి నందిని పుట్టినరోజు రోగుల నందు జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో మంచి కొలువును సాధించాలని, పేదలను ఆదుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోమ ప్రవీణ్ సరిత, పూజా, నాగరాజు, మధు, రమేష్, సతీష్, వేణు, శ్రీనివాస్,సూరయ, బిక్షం తదితరులు పాల్గోన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట: ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**....కొండల్(సాక్షి రిపోర్టర్ ) జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**చింతపల్లి జూన్ 14(మనం న్యూస్):** జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో మండలానికి చెందిన కొల్కులపల్లి కొండల్(సాక్షి రిపోర్టర్) జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే బుధవారం పాల్గొని కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపార

## న్యాయం చేయండని బిజేపిని ఆశ్రయించిన దంపతులు

**సూర్యాపేట టౌన్ జూలై 07 మనం న్యూస్:** తమకు న్యాయం చేయాలంటు చివ్వెంల మండల కేంద్రానికి చెందిన పొనుగోటి వెంకట్ భార్య సవితలు శుక్రవారం బిజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్‌రావును ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే...... చివ్వెంల మండల కేంద్రానికి చెందిన పొనుగోటి వెంకట్‌కు 2017లో సవితను వివాహం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో 6 నెలలు సఖ్యంగా ఉన్న వెంకట్ తల్లిదండ్రులు రామచందర్‌రావు జయమ్మ, సోదరి సునిత, బావ రాజేష్, బంధువులు వరకట్నం తెవాలంటు తన భార్యను వేదిస్తున్నారని భర్త వెంకట్ ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే చివ్వెంలలో తమకు సంబంధించిన 14 ఎకరాల భూమి ఉన్నదని ఆ భూమికి సంబంధించి మండలానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి నా తల్లిదండ్రులను, సోదరిని మచ్చిక చేసుకుని తమను వేధిస్తున్నారని, ఈ విషయమై చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో పలుసార్లు కేసు నమోదు చేయాలని ఎస్సై విష్ణుని వేడుకున్న కేసు నమోదు చేసుకోవడంలేదన్నారు. దీంతో విసిగిపోయిన తాము బిజెపి నాయకులను సంప్రదించామని, తమకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతోనే గోడును వినిపించేందుకు రాష్ట్ర నాయకుడు వరుణ్‌ను కలిశానని తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరుణ్‌రావు మాట్లాడు తూ..... బాధితులకు న్యాయం జరిగేంత వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని, అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించే పోలీసు అధికారులను వదిలిపెట్టే సమస్యలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధనుంజయ్ గౌడ్, శివ పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**తిరుమలగిరి జూలై 07 మనం న్యూస్:** మండల కేంద్రములోని ఎమ్మెల్యే నివాసంలో మండల పరిధిలోని వెలిశాల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువ కప్పి ఎమ్మెల్యే గాదరి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో పల్లె కృష్ణ, చిలకల మధు, ఆల్లకుంట్ల సంపత్, ఉపేంద్రచారి, మహేష్, అజయ్, సంపత్, వీరితో పాటు పలువురు కార్యకర్తలు చేరారు.



# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**నకిరేకల్, జూలై 07,(మనం న్యూస్):** ఎమ్మార్పీఎస్ 29 వ ఆవిర్భావ దినోత్సవం మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నకిరేకల్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ తొలితరం ఉద్యమకారులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ...ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగ జాతి హక్కుల కోసం ఏర్పడినా ఉద్యమం. ఈ తెలుగు నేలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో ఫలితాలను ఈ సమాజానికి సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉంది.నేటికి 28 సంవత్సరాలు పూర్తి చేసుకొని, 29వ సంవత్సరంలో అడుగుపెడుతోంది. మాదిగల చిరకాల కోరిక ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి, మాదిగల ఆవేదనను అర్థం చేసుకొని,రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం నకిరేకల్ సెంటర్ లోఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ మరియు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు వంగూరి ప్రసాద్ మాదిగ, నకిరేకల్ సమన్వయకర్త వంగూరి రామన్న మాదిగ ,ఎమ్మార్పీఎస్ కేతేపల్లి మండల అధ్యక్షులు పందిరి రమేష్ మాదిగ, మాచర్ల సుధాకర్, కందికంటి జానయ్య,కొండేటి శ్రీను, వంగూరి జానయ్య ,మంద కుమార్, బొజ్జ విజయ్,జిల్లా ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ తొలితరం ఉద్యమకారులు మర్రి దాసయ్య ,మర్రి సుధాకర్, జిల్లా వెంకటయ్య,జిల్లా రాములు ,పులెంల్ల ముత్తయ్య, పోక రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించాలి:

### టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ.



**కోదాడ, జూలై 7(మనం న్యూస్):** ఏబిసిడి వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతా బాబు మాదిగ అన్నారు.శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్ లో ఆయన జెండా ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి నేటికి 9 సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయకపోతే రానున్న రోజుల్లో బిజెపి పార్టీని ఓడించడానికి మాదిగలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఓబిసి,మైనార్టీ నాయకులు పంది తిరుపతయ్య,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కలకొండ ఆదినారాయణ,ఎస్సీ నాయకులు వేమిదాల ఆనందరావు,వెంకటయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోలంపల్లి శ్రీను, ప్రసాద్,పిడమర్తి బాబురావు,పంది యేసు,ఉప్పలయ్య,చింత వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## షీటీం పై విద్యార్థులకు అవగాహన



**సూర్యాపేట టౌన్ జూలై 07 మనం న్యూస్:** పట్టణంలోని ఎస్ఎల్ఎస్ పాఠశాలలో శుక్రవారం షీటీంపై విద్యార్థులకు డీఎస్పీ నాగభూషణం ఆదేశానుసారం కళాబృందం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సైబర్‌నేరాలు, మహిళలు, పిల్లల భద్రతల గురించి పోలీస్ కళాబృందం అవగాహన కల్పించారు. మహిళా భద్రత కోసం 100 డయల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాండ్స్, సైబర్ నేరాల గురించి టోల్ ఫ్రీ 1930, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాలు, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీటీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాఫర్, ఎల్లరెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ సాయి కృష్ణ, కళాబృందం సభ్యులు మల్లయ్య, గోపయ్య, నాగార్జున, కృష్ణ, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## మోత్కూరులో రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**మోత్కూర్, జూలై 7(మనం న్యూస్):** రెడ్ క్రాస్ సంస్థ సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింతగా చేరువ చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యేగాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూర్ మండలశాఖ భవనానికి శుక్రవారం జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహించడంలో రెడ్ క్రాస్ కు ఎంతో పేరుందన్నారు. రెడ్ క్రాస్ ద్వారానే రక్తదాన సేకరణ విస్తృతంగా జరుగుతుందని, యువతను రక్తదానం చేయడంలో మరింతగా ప్రోత్సహించాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రెడ్ క్రాస్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఎక్కువ సార్లు రక్తదానం చేసి గవర్నర్ అవార్డులు పొందిన జె.సుబ్రమణ్యశర్మ, అహ్మద్ లను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం 40 మంది మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి రెడ్ క్రాస్ అందించిన కిచెన్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ యాదాద్రి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు కె.ప్రభాకర్ రెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎన్.చారి, మోత్కూర్ మండలశాఖ కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడు ముప్ప వెంకట్ రెడ్డి, కోశాధికారి బుస్సా రవి, క్యాంపుల చైర్మన్ చేపూరి అనిల్, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బీసు మత్స్యగిరి, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థను నిర్వీర్యపరుస్తున్న బిజెపి



**సూర్యాపేట టౌన్ జూలై 07 మనం న్యూస్:** న్యాయ వ్యవస్థను రోజురోజుకు బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం గుజరాత్ రాష్ట్రంలోని హైకోర్టు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్టేను నిరాకరించినందుకు వినూత్నంగా కళ్లకు గంతలు కట్టుకుని ఎంజీరోడ్ గాంధీ విగ్రహం సమీపంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైటాయించి మాట్లాడుతూ..... బిజెపి పాలనలో దేశంలో సాధారణ ప్రజానీకానికే, కాక దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పాలించిన కుటుంబానికి సైతం న్యాయం లభించడంలేదని, ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేకమన్నారు. భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, సాయి, మాణిక్యం, వేణు, నరేందర్, పాల్గొన్నారు.

## టిఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**ఆత్మకూరు(ఎం), జూలై 7 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలో టి ఎమ్ ఆర్ పి ఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం ఇంచార్జ్ కుమ్మరి కుంట్ల గణేష్, టి ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు మందుల పరుశరాములు, మండల మాజీ మండల అధ్యక్షుడు మేడి శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కదిరి నవీన్, మాజీ మండల అధ్యక్షుడు పంది రవీందర్ మాదిగ, సీనియర్ నాయకులు సుంచు పరమేష్, గట్టు శంకర్, కార్య వర్గ సభ్యులు కదిరే శివకుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గంగారపు చంద్రయ్య, పోలేపాక జిల్లా మహిళా అధ్యక్షురాలు సుశీల, కార్యవర్గ సభ్యులు కిష్టయ్య పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా నిత్య పూజలు..

అమ్మవారికి ఊంజల్ సేవ....     స్వామివారి నిత్య రాబడి 14,55,335............



**యాదగిరిగుట్ట, జులై 7 (మనం న్యూస్ ):** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నృసింహుడికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. స్వామివారి సన్నిధిలో బుధవారం నిత్య పూజా కైంకర్యాలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. వేకువజామున సుప్రభాతంతో ఆరంభమైన నిత్యారాధనలు రాత్రివేళ శయనోత్సవాలతో ముగిసాయి. గర్భాలయంలోని మూల మూర్తులను ప్రతిష్టా అలంకార మూర్తులను అర్చక స్వాముల వేదమంత్ర పఠ ణాలు మంగళ వాయిద్యాలు నడమ పంచామృతాలతో అభిషేకించారు. స్వామి వారు అమ్మవారికి సహస్రనామ పఠణాలతో తులసి అర్చనలు నిర్వహించారు. అష్టభుజ ప్రాకారమంతకంలో విశ్వక్సేనుడికి తొలి పూజతో సుదర్శనరసింహ హోమం నిత్యతిరుకల్యాణములను ఆగమశాస్త్ర రీతిలో చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సవమూర్తుల చెంత సువర్ణా పుష్పార్చన అష్టోత్తర పూజలు పాల్గొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన శ్రీ శ్రీ పర్వత వర్ధినిరామలింగేశ్వర స్వామికి ముఖమండపం లో స్పటిక రామలింగేశ్వరుడికి పూజారులు ఘనంగా పూజలు నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతమంటపాలలో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించారు. స్వామివారి అనుబంధ ఆలయం పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో నిత్య పూజా కైంకర్యాలు ఆగమశాస్త్ర పద్ధతిలో కొనసాగాయి...... ఆండాళ్ అమ్మవారికి ఉంజల్ సేవ ను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు...........సినీ నటులు కార్తికేయ, సినీ హీరో బ్రహ్మాజీ శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. కార్తికేయ శ్రీ స్వామివారికి పుష్పార్చన, అనంతరము వేదాశీర్వచనం జరిపించుకోగా, బ్రహ్మాజీ వారు అమ్మవారికి ఉంజల్ సేవా, వేదాశీర్వచనం జరిపించుకున్నారు.... ...................స్వామివారి నిత్య రాబడి 14,55,335 యాదగిరిగుట్ట దేవస్థానం కు వివిధ శాఖల నుండి వచ్చిన ఆదాయం 14,55,335 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్ అనిల్ కుమార్

**మిర్యాలగూడ , జూలై 7(మనం న్యూస్):** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.శుక్రవారం మిర్యాలగూడ తహసిల్దార్ అనిల్ కుమార్ ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కేంద్రం ద్వారా వివిధ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.ఆయన వెంట ఆర్ఐ సత్యనారాయణ, వెంకటాద్రిపాలెం సర్పంచ్ బారెడ్డి అశోక్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు వెంకన్న, నాగభూషణం,ఆధార్ కేంద్రం నిర్వాహకులు రాజా పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం

**వలిగొండ, జూలై 7 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం, వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని వలిగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ల రామచంద్రన్ మాదిగ జెండా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మగౌరవ నినాదం తో ఎస్సీ రిజర్వేషన్లు సమానంగా పంపిణీ చేయాలని డిమాండ్ తో మంద కృష్ణ మాదిగ సారథ్యం లో పురుడు పోసుకున్న మాదిగ దండోరా మాదిగలతో పాటు ఉపకులాలకు, పీడిత వర్గాలకు ఆత్మగౌరవ దిక్సూచి గా నిలిచి అస్తిత్వ ఉద్యమాలకు అండగా ఉంటునే మానవీయ ఉద్యమాలు నిర్మించి వికలాంగుల, వృద్ధుల, వితంతువుల పెన్షన్ పెంచాలని పోరాటం చేసి ఫలితం రాబట్టిందని, గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్ల కోసం ఉద్యమించి ఆరోగ్యశ్రీ సాధించిందని, తెలంగాణ పోరాటం లో గల్లీ నుండి ఢిల్లీ దాకా దండోరా దరువు మోగించి తెలంగాణ ఉద్యమం పతాక స్థాయికి చేరడం లో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి మండల ఇంచార్జి దుబ్బ దానయ్య మాదిగ, ఎమ్మెస్పీ మండల కన్వీనర్ కందుల అంజయ్య మాదిగ, మాల మహానాడు రాపోల్ పవన్, సలి గంజి బిక్షపతి, పోలపాక జానకి రాములు, కలిమెరి సుదర్శన్, పల్లెర్ల సహదేవ్, దుబ్బ నరేష్, వెంకటగల్ల బాల్ నరసింహ, దుబ్బ అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించాలి

టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ.



**కోదాడ, జూలై 7(మనం న్యూస్):** ఏబిసిడి వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని టీఎస్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతా బాబు మాదిగ అన్నారు.శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్ లో ఆయన జెండా ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి నేటికి 9 సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందన్నారు. పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయకపోతే రానున్న రోజుల్లో బిజెపి పార్టీని ఓడించడానికి మాదిగలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఓబిసి,మైనార్టీ నాయకులు పంది తిరుపతయ్య,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కలకొండ ఆదినారాయణ,ఎస్సీ నాయకులు వేమిడాల ఆనందరావు,వెంకటయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోలంపల్లి శ్రీను, ప్రసాద్,పిడమర్తి బాబురావు,పంది యేసు,ఉప్పలయ్య,చింత వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మా రెడ్డికి ఘన సన్మానం

**ఆత్మకూరు (ఎం), జూలై 7 (మనం న్యూస్):** ఆత్మకూరు ఎం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా యాస లక్ష్మారెడ్డి నియమించడంతో శుక్రవారం వారిని స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోతగాని మల్లేశం అధ్యక్షతన పట్టణ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో లేకున్నా ఆత్మకూరు మండలంలో యాస లక్ష్మారెడ్డి సారథ్యంలో మండల ఎంపీపీ, జెడ్పీటీసీ, పాక్స్ చైర్మన్, వైస్ ఎంపీపీ, పాక్స్ వైస్ చైర్మన్, మెజారిటీ స్థానాల సర్పంచులు ఎంపీటీసీల స్థానాలను కైవసం చేసుకోవడం అది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకుల సమిష్టి కృషియే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, ముద్దసాని సిద్దులు, బాషబోయిన పాపయ్య, కట్టెకోల హన్మంతు గౌడ్, దొంతరబోయిన నవ్య భాస్కర్, పంజాల నర్సయ్య, బొబ్బల అంజి రెడ్డి, వేముల నర్సింహా, వరికుప్పల శేఖర్, జన్నాయికోడె యుగెందర్, ఎలగందుల సైదులు, పైళ్ళ దామోదర్ రెడ్డి, గుండెగాని ఐలయ్య, లింగయ్య, రంగ స్వామి, బొంత అంజయ్య, పాశం అనంత రెడ్డి, ఎలగందుల శ్రీను, దిగోజు శ్రీనివాస్ చారి, నాతి వీరస్వామి, బండ నర్సయ్య, ఎలగందుల మహేష్, తవిటి రాజు, చిత్తర్ల అనిల్, లోడి మహేష్, గడ్డం హరీష్, దిగోజు భరత్, కోరే మహేష్, పైల్ల మహేష్, చేపురు సాయి సోమేశ్వర్, పాల్గొన్నారు.



# మోత్కూరు కస్తూర్బా స్కూల్లో నూతన భవనం ప్రారంభం



**మోత్కూర్, జూలై 7(మనం న్యూస్):** ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలలు ఏర్పాటు చేసి ఆడబిడ్డల విద్యకు భరోసా కల్పించిందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో రూ.1.35 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదుల భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితితో పాటు పలు రకాల కారణాలతోవిద్యకు దూరమవుతున్న ఆడబిడ్డలకు అన్ని రకాల వసతులు కల్పించి చదివించాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ కస్తూర్బా పాఠశాలలు ఏర్పాటు చేశారని, విద్యార్థినులకు పాఠశాలల్లో మంచి వసతులు కల్పించి విద్యాబోధన చేస్తున్నారన్నారు. పదవ తరగతి పూర్తయిన తర్వాత కూడా చదువు మానేయకుండా ఉన్నతవిద్య అందించడానికి పాఠశాలలకు అనుబంధంగానే ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేశారని, ఆడబిడ్డల చదువుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఉపాధి అవకాశాలు పెంపొందేలా వృత్తి విద్యా కోర్సులు అందిస్తుందని, వారి ఉన్నతికి ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే విద్యార్థినులతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ఎలిమినేటి సందీప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మి మారయ్య, నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల,శైలజ ఎంఈవో మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, జీఈసీవో వి.శ్రీధర్, ఎస్ వో యాదమ్మ, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**మోత్కూరు, జూలై 7(మనం న్యూస్):** రెడ్ క్రాస్ సంస్థ సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింతగా చేరువ చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యేగాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు మండలశాఖ భవనానికి శుక్రవారం జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహించడంలో రెడ్ క్రాస్ కు ఎంతో పేరుందన్నారు. రెడ్ క్రాస్ ద్వారానే రక్తదాన సేకరణ విస్తృతంగా జరుగుతుందని, యువతను రక్తదానం చేయడంలో మరింతగా ప్రోత్సహించాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రెడ్ క్రాస్ ద్వారా మరిన్ని కార్యక్రమాలుచేపట్టాలని కోరారు. ఎక్కువ సార్లు రక్తదానం చేసి గవర్నర్ అవార్డులు పొందిన జె.సుబ్రమణ్యశర్మ, అహ్మద్ లను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం 40 మంది మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి రెడ్ క్రాస్ అందించిన కిచెన్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ యాదాద్రి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మి నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు కె.ప్రభాకర్ రెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎన్.చారి, మోత్కూరు మండలశాఖ కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడు ముప్ప వెంకట్ రెడ్డి, కోశాధికారి బుస్సా రవి, క్యాంపుల చైర్మన్ చేపూరి అనిల్, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బీసు మత్స్యగిరి, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీఅధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్ అనిల్ కుమార్

**మిర్యాలగూడ , జూలై 7(మనం న్యూస్):** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.శుక్రవారం మిర్యాలగూడ తహసిల్దార్ అనిల్ కుమార్ ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కేంద్రం ద్వారా వివిధ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.ఆయన వెంట ఆర్ఐ సత్యనారాయణ, వెంకటాద్రిపాలెం సర్పంచ్ బారెడ్డి అశోక్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు వెంకన్న, నాగభూషణం,ఆధార్ కేంద్రం నిర్వాహకులు రాజా తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూరు కస్తూర్బా స్కూల్లో నూతన భవనం ప్రారంభం



**మోత్కూర్, జూలై 7(మనం న్యూస్):** ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలలు ఏర్పాటు చేసి ఆడబిడ్డల విద్యకు భరోసా కల్పించిందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో రూ.1.35 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదుల భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితితో పాటు పలు రకాల కారణాలతోవిద్యకు దూరమవుతున్న ఆడబిడ్డలకు అన్ని రకాల వసతులు కల్పించి చదివించాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ కస్తూర్బా పాఠశాలలు ఏర్పాటు చేశారని, విద్యార్థినులకు పాఠశాలల్లో మంచి వసతులు కల్పించి విద్యాబోధన చేస్తున్నారన్నారు. పదవ తరగతి పూర్తయిన తర్వాత కూడా చదువు మానేయకుండా ఉన్నతవిద్య అందించడానికి పాఠశాలలకు అనుబంధంగానే ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేశారని, ఆడబిడ్డల చదువుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఉపాధి అవకాశాలు పెంపొందేలా వృత్తి విద్యా కోర్సులు అందిస్తుందని, వారి ఉన్నతికి ఎనలేని కృషి చేస్తుందన్నారు. అద్దె భవనాల ఇబ్బందులను తొలగించడానికి పాఠశాలలకు ప్రభుత్వం అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మిస్తుందని, విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని కోరారు. ఎమ్మెల్యే విద్యార్థినులతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ఎలిమినేటి సందీప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ మారయ్య, నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల,శైలజ ఎంఈవో మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, జీఈసీవో వి.శ్రీధర్, ఎస్ వో యాదమ్మ, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం

**వలిగొండ, జూలై 7 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం, వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని వలిగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ల రామచంద్రన్ మాదిగ జెండా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మగౌరవ నినాదం తో ఎస్సీ రిజర్వేషన్లు సమానంగా పంపిణీ చేయాలని డిమాండ్ తో మంద కృష్ణ మాదిగ సారథ్యం లో పురుడు పోసుకున్న మాదిగ దండోరా మాదిగలతో పాటు ఉపకులాలకు, పీడిత వర్గాలకు ఆత్మగౌరవ దిక్సూచి గా నిలిచి అస్తిత్వ ఉద్యమాలకు అండగా ఉంటునే మానవీయ ఉద్యమాలు నిర్మించి వికలాంగుల, వృద్ధుల, వితంతువుల పెన్షన్ పెంచాలని పోరాటం చేసి ఫలితం రాబట్టిందని, గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్ల కోసం ఉద్యమించి ఆరోగ్యశ్రీ సాధించిందని, తెలంగాణ పోరాటం లో గల్లీ నుండి డిల్లీ దాకా దండోరా దరువు మోగించి తెలంగాణ ఉద్యమం పతాక స్థాయికి చేరడం లో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి మండల ఇంచార్జి దుబ్బ దానయ్య మాదిగ, ఎమ్మెస్పీ మండల కన్వీనర్ కందుల అంజయ్య మాదిగ, మాల మహానాడు రాపోల్ పవన్, సలి గంజి బిక్షపతి, పోలపాక జానకి రాములు, కలిమెరి సుదర్శన్, పల్లెర్ల సహదేవ్, దుబ్బ నరేష్, వెంకటగల్ల బాల్ నరసింహ, దుబ్బ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణి



**తిరుమలగిరి, జూలై07(మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఇచ్చే రెండు జతల యూనిఫాంను మండలంలోని వెలిశాల ప్రాథమిక పాఠశాలలో గురువారం వెలిశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. శ్రావణ్‌కుమార్ అందజేశారు. ఈసందర్బంగా శ్రవణ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లగుండ్ల సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుం దని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో వచ్చే నిరుపేదలకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తులు మధ్యాహ్న భోజనం, గుడ్లు నాణ్యమైన భోజనం అందుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. ఎల్లమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## సుప్రజ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపిన బొలగాని జయరాములు



**ఆత్మకూరు (ఎం), జూలై 7 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండలం కొరటికల్ గ్రామానికి చెందిన కోల విష్ణు గౌడ్ గీత కార్మికుడు గురువారంరోజు సాయంత్రం వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడి నడుముకి. ఎడమకాలు విరగడం జరిగింది. తీవ్రగాయాలతో ఉన్న కల్లుగీత కార్మికునికి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయ రాములు సహకరం తో చికిత్స కోసం సుప్రజ హాస్పిటల్ కి వెళ్లడం జరిగింది. యాదగిరిగుట్టలో జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో సుప్రజా హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ గౌడ్ రాష్ట్రంలో ఎక్కడైనా వృత్తి పని చేస్తూ ప్రమాదవశాత్తు గాయపడిన గీత కార్మికులకు తన హాస్పటల్లో ఉచిత వైద్యం అందిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు 34 మందికి సుమారు 45 లక్షల రూపాయల విలువైన వైద్యాన్ని ఉచితంగా అందివ్వడం జరిగింది. కోల విష్ణు గౌడ్ కు కూడా సుప్రజా హాస్పిటల్ యజమాన్యం ఉచిత వైద్యం అందివడం జరిగింది. శుక్రవారం సుప్రజా హాస్పిటల్ కు కేజీ కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, కేజీ కేఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కోల వెంకటేష్ గౌడ్ వెళ్లి కోల విష్ణు గౌడ్ ను పరామర్శించి అతనికి ఉచిత వైద్యం అందించిన సుప్రజా హాస్పిటల్ యజమాన్యానికి, ఎం.డి శిగ విజయ్ కుమార్ గౌడ్, వారి హాస్పటల్ సిబ్బందికి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరఫున, యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున హృదయపూర్వక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మా రెడ్డికి ఘన సన్మానం



**ఆత్మకూరు (ఎం), జూలై 7 (మనం న్యూస్):**

ఆత్మకూరు ఎం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా యాస లక్ష్మారెడ్డి నియమించడంతో శుక్రవారం వారిని స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోతగాని మల్లేశం అధ్యక్షతన పట్టణ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో లేకున్నా ఆత్మకూరు మండలంలో యాస లక్ష్మారెడ్డి సారథ్యంలో మండల ఎంపీపీ, జెడ్పీటీసీ, పాక్స్ చైర్మన్, వైస్ ఎంపీపీ, పాక్స్ వైస్ చైర్మన్, మెజారిటీ స్థానాల సర్పంచులు ఎంపీటీసీల స్థానాలను కైవసం చేసుకోవడం అది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకుల సమిష్టి కృషియే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, ముద్దసాని సిద్దులు, బాషబోయిన పాపయ్య, కట్టెకోల హన్మంతు గౌడ్, దొంతరబోయిన నవ్య భాస్కర్, పంజాల నర్సయ్య, బొబ్బల అంజి రెడ్డి, వేముల నర్సింహా, వరికుప్పల శేఖర్, జన్నాయికోడె యుగెందర్, ఎలగందుల సైదులు, పైళ్ళ దామోదర్ రెడ్డి, గుండెగాని ఐలయ్య, లింగయ్య, రంగ స్వామి, బొంత అంజయ్య, పాశం అనంత రెడ్డి, ఎలగందుల శ్రీను, దిగోజు శ్రీనివాస్ చారి, నాతి వీరస్వామి, బండ నర్సయ్య, ఎలగందుల మహేష్, తవిటి రాజు, చిత్తర్ల అనిల్, లోడి మహేష్, గడ్డం హరీష్, దిగోజు భరత్, కోరే మహేష్, పైల్ల మహేష్, చేపురు సాయి సోమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నోముల నరేష్‌యాదవ్



**జాజిరెడ్డిగూడెం, జూలై07(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా నోమలు నరేష్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా యల్మకంటి యాదగిరిగౌడ్, బండారి గిరిబాబు, ప్రధాన కార్యదర్శిగా వల్లాల చిన్న కోటియాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఓర్సు నరేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా మండల ప్రవీణ్, కోశాధికారిగా కర్కని నాగరాజులు ఎన్నికయ్యారు. ఈసందర్బంగా నూతన అధ్యక్షుడు నోముల నరేష్‌యాదవ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## ప్రధానోపధ్యాయుడికి బాధ్యతలు స్వీకరణ

**తుంగతుర్తి జూలై 07 మనం న్యూస్:** మండల పరిధిలోని వెంపటి గ్రామ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపధ్యాయుడుగా కూరపాటి రవీందర్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు జిల్లా విద్యశాఖ కార్యలయం నుండి పంపిన నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపధ్యయుడు మాట్లాడుతూ.... తాను చదువుకున్న పాఠశాలకే రావడం నా అదృష్టమని, ఎందుకంటే ఇక్కడ నేను విద్య బుద్దులు నేర్చుకుని మంచి విద్యను అభ్యసించానని తెలియజేశారు. ప్రవేటు పాఠశాలకు దీటుగా విద్యను అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యపక బృంధం లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, కర్ణాకర్, వీరమల్లు, సుచిత, సురేందర్, గోపయ్య, సునిత, బాలయ్య, సుభద్ర పాల్గొన్నారు.



## రెండోవ రోజు కొనసాగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె



**పెన్‌పహాడ్, జూలై07(మనం న్యూస్):** గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు పెంపు ఉద్యోగాల పర్మినెంట్ కొరకు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె శుక్రవారం రెండోవ రోజు చేరుకుంది. ఈసందర్బంగా గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచి పర్మినెంట్ చేయడంతో పాటు గ్రామ పంచాయతీ వర్కర్లను కరోబార్, బిల్లు కలెక్టర్‌లుగా పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో మామిడి బిక్షం, యల్లమ్మ, సైదులు, శ్రీనివాస్, వెంకన్న, రమణయ్య, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ బాలికలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



**తుంగతుర్తి, జూలై07(మనం న్యూస్)ః** తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ బాలికలకు తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ శుక్రవారం అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన బెల్లకొండ కనకమ్మ ఇటీవల మరణించడంతో అనాదాలైన ఆమె ఇద్దరి ఆడపిల్లల కుటుంబ పరిస్థితిని బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దృష్టికి తీసుకవెళ్లగా చల్లించిపోయిన ఎమ్మెల్యే కిశోర్ వెంటనే వారి కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్, దేవాలయ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు గునిగంటి సంతోష్‌గౌడ్, బత్తుల జలేందర్, వీరబోయిన రాములు, ఉప్పుల నాగమల్లు, తన్నీరు నారాయణ, బొజ్జ యాదగిరి, చర్లపల్లి సాయిలు, బొజ్జ సాయిలు, కిరణ్, కొండగడపుల వెంకటేష్, తడకమల్ల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూములను పరిరక్షించుకోవాలి

## – దేవాలయ భూముల సంరక్షణ అధికారి సునీత



**హుజూర్‌నగర్,జూలై7,మనంన్యూస్ః** దేవాలయాలకు సంబంధించిన భూములను సంరక్షించుకుని ఆలయాల అభివృద్ధిని సాధించుకోవాలని దేవాలయ భూముల సంరక్షణ అధికారి సునీత అన్నారు. పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారాంచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం ఉమ్మడి నల్గొండ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మహేంద్రకుమార్‌తో కలిసి ఆలయాల భూముల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... అన్యాక్రాంతమైన వేణుగోపాల స్వామి దేవాలయ భూముల విషయమై ధర్మకర్తలను విచారించారు. వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేధిక అందజేస్తా మన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణా ధికారి గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు స్థానాచార్యులు, సిబ్బంది

# పలు కుటుంబాలకు ఆర్థిక సాయం



**జాజిరెడ్డిగూడెం, జూలై07(మనం న్యూస్)ః** జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ఇటీవలే మరిణించిన కాంగ్రెస్ నాయకులు నర్సింగ భద్రమ్మ, రామన్నగూడెం గ్రామానికి చెందిన మంద వెంకన్న, శ్రీరాముల బాణార్శి చిత్రపటాలకు పూలమాల వేసినివాళులిర్పంచారు. అలాగే జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నిమ్మల పాపయ్య, మెరుగు వీరమల్లు ఆనారోగ్యం బారిన పడగా ఒక్కొక్కరికి రూ. 5వేల ఆర్థిక సాయంను కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర ఛైర్మన్ నాగరిగారి ప్రీతం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు తాను తుంగతుర్తి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయనున్నట్లు చెప్పారు. ఆయా కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ అధ్యక్షుడు శీగ నసీర్‌గౌడ్, నర్సింగ కృష్ణమూర్తి, దాసరి సోమయ్య, నోముల నరేష్, యల్మకంటి యాదగిరి, వెంకన్న, రాజు, లింగయ్య, లింగమల్లు, సత్తయ్య, సోమయ్య, కృష్ణమూర్తి, యాదయ్య, రాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలి :ఎమ్మెల్యే




**జాజిరెడ్డిగూడెం, జూలై07(మనం న్యూస్)ః** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వివిధశాఖల అధికారులతో మాట్లాడుతూ తమ నివేధికలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో ఉమేష్‌చారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

### – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
### – లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



**హుజూర్‌నగర్,జూలై7,మనంన్యూస్ః** నిరుపేదల కుటుంబాలకు ఆపదలో అపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని ఏమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ. 2 లక్షల విలువైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే సైదిరెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా అమలవుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు అందిస్తున్న చెక్కులు వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల బీఆర్ఎస్ ప్రతినిధులు, ముఖ్యనాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## జిజేఆర్ కప్ క్రీడాలను ప్రారంభించిన వేమన్‌రెడ్డి



**పెన్‌పహాడ్, జూలై07(మనం న్యూస్)ః** మండలంలోని జిజేఆర్‌కప్ క్రీడా పోటీలు రెండోవ రోజు కొనసాగుతున్నందున రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి తనయుడు వేమన్‌రెడ్డి మండల పరిధిలోని అనంతారం గ్రామంలో జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్యతో కలిసి రిబెన్ కట చేసి ప్రారంభించారు. అదేవిధంగా మండల పరిధిలోని మహామ్మదాపురం, మెగ్యతండా, ధర్మపురం, భక్తలపురం రంగయ్యగూడెం, తంగేళ్లగూడెం, చిదేళ్ల, మాచారం, పోట్లపహాడ్, దోసపహాడ్, అనాజీపురం గ్రామాల్లో జిజేఆర్ కప్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఆనంతరం మహిళతో కలిసి కోలాటంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, సింగిల్ విండో ఛైర్మన్ వెన్న సీతరాంరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, పొదిల నాగర్జున, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రజిని సుధాకర్, నాగమణి, సైదా, నెమ్మది నగేష్, కళావతి, సైదమ్మ, బొబ్బయ్య, ఈశ్వరమ్మ, పుష్పవతి, శ్రీనివాస్‌రెడ్డి, మామిడి రేవతిపరందములు, నాగార్జున పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలి

**గరిడేపల్లి,జూలై7,మనంన్యూస్ః**

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సీపీఎం మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు శుక్రవారం కొనసాగాయి. ఈ దీక్షలకు సీపీఐ మద్దతు ప్రకటించి మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురం సుధాకర్‌రెడ్డి, వెంకన్న, నర్సయ్య, నబీసాహెబ్, పంచాయితీ కార్మికులు సత్యనారాయణ, నర్సిరెడ్డి, శ్రీను, వెంకన్న, ముత్తయ్య, గోపయ్యలు పాల్గొన్నారు.